తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-12- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 16 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# తెలంగాణ కొత్త మంత్రుల శాఖలు ఇవే

- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు పై ఉత్కంఠ ముగింపు
- ముగ్గురు మంత్రులకు సంబంధిత శాఖల వివరాలు
- కేటాయింపుపై పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్
- సీనియార్టీ, అనుభవం ఆధారంగా శాఖల నిర్ణయం
- రాష్ట్ర సీఎం ఢిల్లీ పర్యటనలో కీలక భేటీలు





హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై ఉత్కంఠకు తెరపడింది. ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు జరిగింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.
గడ్డం వివేక్ కార్మిక, మైనింగ్ శాఖలు
వాకిటి శ్రీహరి పశుసంవర్ధక, స్పోర్ట్ అండ్ యూత్ శాఖలు మిగతా 2లో..

# పిల్లల కిలకిలలతో బడిబాట మొదలు

- వేసవి సెలవులకు గుడ్‌బై – తిరిగి బడిబాట ప్రారంభం
- ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో అలంకరణ హడావిడి
- స్టేషనరీ, యూనిఫార్మ్ షాపుల్లో రద్దీ
- ఆటోలు, బస్సులు విద్యార్థుల రవాణకు సిద్ధం
- టీచర్లకు ఉన్నతాధికారుల సూచనలు, వాట్సాప్ అలర్టులు
- 62 లక్షల విద్యార్థులు స్కూళ్లకు సిద్ధంగా
- టీచర్ల సర్దుబాటు ప్రక్రియకు అధికారులు రంగం సిద్ధం

2లో..



# కాళేశ్వరం నిర్మాణ నిర్ణయం ఎవరిది?

## కాళేశ్వరం నిర్ణయం ప్రభుత్వానిదే కమిషన్ ఎదుట తేల్చిచెప్పిన కేసీఆర్

- తుమ్మిడిహెట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్పు ఎందుకు?
- బ్యారేజీల్లో నీటి నిల్వ ఆదేశాలు ఎవరివి?
- ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌పై స్పష్టత
- బ్యారేజీల స్థలాల ఎంపికలో సాంకేతిక ప్రమాణాలు
- కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ స్థాపన ఉద్దేశ్యం
- కేసీఆర్ విచారణకు హాజరైన విధానం
- ఓపెన్‌కోర్టుకు విముఖత, ముఖాముఖీ విచారణ
- హరీశ్‌రావు, ఈటల, కేసీఆర్ సమాన వాదనలు
- విచారణ రోజున బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలన్న నిర్ణయం అధికారులదేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌కు తెలిపారు. పంప్‌హౌస్ హెడ్‌కు తాకేంతవరకు నీటిని వారే నిల్వ చేశారని చెప్పారు. నీటి నిల్వకు తాను ఎటువంటి ఆదేశాలూ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం తమ ప్రభుత్వ హయాంలో రూ.280 కోట్ల నిధులు విడుదల చేశామని, వాటిని వినియోగించే అధికారం కూడా అధికారులకు దఖలు పరిచామని వెల్లడించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన నిర్ణయం నాటి మంత్రివర్గం తీసుకుందని, ప్రభుత్వ ఆమోదంతోనే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామన్నారు. బ్యారేజీల కోసం స్థలాల ఎంపిక పూర్తిగా సాంకేతికంగానే జరిగిందని తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం కోసం నిధులు సమీకరించేందుకే ఇరిగేషన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, ప్రాజెక్టు వినియోగం ద్వారా సమకూరే నిధులతో ఆ రుణాలను తిరిగి చెల్లించాలనుకున్నామని వివరించారు. మిగతా 2లో..

## సామాజిక న్యాయంతోనే శాఖల కేటాయింపు

- కులగణన చర్చకే ఢిల్లీకి
- 97 శాతం జనాభాపై సమగ్ర సర్వే
- ఎస్సీలకు 27% పదవులు – ఎస్టీలకు ప్రాధాన్యం
- స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు
- సుదర్శన్ రెడ్డి కమిటీ సూచనలు అమలు
- శాఖల ప్రక్షాళన ప్రచారంలో నిజం లేదు
- కొత్త మంత్రులకు శాఖల పంపిణీ
- కాళేశ్వరం అక్రమాలపై చర్యలు తప్పవు


2లో..



## కరోనా వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

న్యూ ఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

దేశంలో కరోనా వైరస్ కలకలం రేపుతోంది. గత కొన్నిరోజులుగా అన్ని రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీకి ముందు మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ టెస్టు చేయించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదిస్తోంది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8



గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది.



## తత్కాల్ రైలు టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి

న్యూ డిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. తత్కాల్ రైలు టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసింది. ఆధార్ అథెంటికేషన్ చేసిన యూజర్లు మాత్రమే జులై ఒకటో తేదీ నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్ ద్వారా తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోగలుగుతారని రైల్వే మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. జులై 15 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ ఓటీపీ తప్పనిసరని పేర్కొంది. ఈ మేరకు మంత్రిత్వశాఖ జారీ చేసిన ప్రకటనలో సిస్టమ్ జనరేటెడ్ ఓటీపీ ధ్రువీకరించిన తర్వాత మాత్రమే తత్కాల్ టికెట్లు భారతీయ రైల్వేల కంప్యూటరైజ్డ్ పీఆర్ఎస్ (ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్) కౌంటర్లు, ఏజెంట్ల ద్వారా బుకింగ్ కోసం అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

మిగతా 2లో..

## ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల

- కేటాయించిన లక్ష్యానికన్న తక్కువగా సరఫరా చేసిన కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం
- అన్ని మండలాల్లో రైతుల అవసరాల తగ్గట్టుగా ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలి
- జిల్లా వారిగా కేటాయించిన ఎరువులను, ఆ జిల్లాలలోనే పంపిణీ చేసేలా కంపెనీలు జాగ్రత్త వహించాలి
- కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశం

7లో..



# మహోద్యమంలా వనమహోత్సవం!

### రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

### పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణతో పాటు వన మహోత్సవం 2025 పోస్టరు ఆవిష్కరించిన మంత్రి

- పండ్ల మొక్కలకు ప్రాధాన్యత, నీటి సదుపాయంపై శ్రద్ధ
- 2024లో లక్ష్యానికి చేరువైన నాటింపు
- గ్రామస్థాయిలో వన నర్సరీలు ఏర్పాటు
- గత అనుభవాల నుండి పాఠాలు, జాగ్రత్తల పట్ల దృష్టి
- ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ, ప్రాధాన్య మొక్కల జాబితా
- వివిధ ప్రదేశాల్లో పూల మొక్కల నాటకం
- ముందుగానే వచ్చిన మాన్సూన్‌కు అనుగుణంగా ప్రణాళిక
- ఈత, తాటి, వేప మొక్కలకు ప్రాధాన్యత



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చెప్పారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం 2025 పోస్టరు బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షిణాధికారిణి (%ాజజఖీ నశీటట%) డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మిగతా 7లో..

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# కాళేశ్వరం నిర్మాణ నిర్ణయం ఎవరిది?

(మొదటి పేజీ తరువాయి)

కానీ, వివిధ కారణాల వల్ల అది సాధ్యం కాలేదన్నారు. కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ బుధవారం హాజరయ్యారు. అయితే విచారణకు ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఓపెన్ కోర్టులో కేసీఆర్‌ను విచారించేందుకు కమిషన్ ఏర్పాట్లు చేయగా.. తనకు తీవ్రంగా జలుబు ఉందని, గుంపులో ఉంటే ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఓపెన్ కోర్టు విచారణ వద్దని చెప్పడంతో కమిషన్ అందుకు అంగీకరించింది. అప్పటిదాకా ఓపెన్ కోర్టులో కూర్చున్నవారందరితోపాటు కేసీఆర్‌కు తోడుగా వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బయటికి పంపించింది. అనంతరం ముఖాముఖి విధానంలో కేసీఆర్‌ను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన విచారణ 50 నిమిషాల పాటు కొనసాగింది. విచారణ సందర్భంగా 'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార' పేరుతో ఇటీవల హరీశ్‌రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆంగ్ల ప్రతిని కమిషన్‌కు కేసీఆర్ అందజేశారు.

**కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణ నిర్ణయం ఎవరిది? తుమ్మిడిహెట్టి వద్ద కాకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు ఏ కారణాలతో కట్టారు?**

కేసీఆర్: కాళేశ్వరం బ్యారేజీలు కట్టాలనే నిర్ణయం రాజకీయమైనదే అయినప్పటికీ.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) తెలిపింది. అక్కడ 165 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందని లేఖ రాసింది. అందులోనూ 63 టీఎంసీలు ఎగువ రాష్ట్రాలకు వాటా ఉందని, ఆ రాష్ట్రాలు ప్రాజెక్టులు కట్టుకుంటే 63 టీఎంసీల నీరు దిగువకు రావని చెప్పింది. మరోవైపు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరుపగా... బ్యారేజీని 148 అడుగులతో కట్టడానికే అనుమతిస్తామని చెప్పారు. 152 అడుగులతో బ్యారేజీ కడితే ముంపు ఉంటుందని, ఇందుకు అంగీకరించబోమని అన్నారు. దీంతో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు నిర్ణయం తీసుకున్నాం. దీనికన్నా ముందు తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం సాధ్యం కాదని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టాలని హైపవర్ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై వ్యాప్కోస్‌తో లైడార్ సర్వే చేయించగా.. మేడిగడ్డ వద్ద 282.3 టీఎంసీల నీటి లభ్యత ఉందని అందులో 230 టీఎంసీల నీటి వినియోగానికి మేడిగడ్డ వద్ద అవకాశం ఉందని నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగానే బ్యారేజీల నిర్మాణంపై నిర్ణయం తీసుకున్నాం. ఈ నిర్ణయం మంత్రివర్గం, ప్రభుత్వం ఆమోదంతో తీసుకున్నదే. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ లేఖలు, మహారాష్ట్ర అభ్యంతరాలతో రీఇంజనీరింగ్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాం. ఇది అతిపెద్ద ప్రాజెక్టు. దీని నిర్మాణంలో 4వేల మంది ఇంజనీర్లు పనిచేశారు. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును 7 లింక్‌లుగా ప్రతిపాదించగా.. ఒక్క తుమ్మిడిహెట్టి బ్యారేజీ తప్ప.. మిగిలిన లింకులన్నీ ప్రాణహితచేవెళ్లలోనివే.

**బ్యారేజీల్లో నీటి నిల్వకు ఆదేశాలు ఇచ్చింది ఎవరు?**

కేసీఆర్: ఆ నిర్ణయం అధికారులదే. కన్నెపల్లి(మేడిగడ్డ) వద్ద ఉన్న పంప్‌హౌస్ హెడ్‌కు నీరు అందేదాకా, సిరిపురం(అన్నారం) పంప్‌హౌస్ నుంచి మోటార్లు నడవడానికి నీరు అందేదాకా, కాశిపేట(సుందిళ్ల) పంప్‌హౌస్ హెడ్‌కు నీరు తాకేంతవరకు నీటిని అధికారులే నిల్వ చేశారు. నీటి నిల్వకు ఆదేశాలు ఇవ్వలేదు.

**బ్యారేజీల వైఫల్యానికి ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కూడా ఒక కారణమా?**

రాష్ట్రంలో ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం రూ.280 కోట్ల నిధులు విడుదల చేశాం. 2020 డిసెంబరు 28న జీవో నెం.45 ద్వారా మాన్యువల్ విడుదల చేశాం. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు సరిపడా నిధులు రాష్ట్రంలో ఉన్నాయి. వాటి వినియోగించే అధికారాలను కూడా అధికారులకు దఖలు పరిచాం. గోదావరిలో భారీగా వరద వస్తున్నందున.. కట్టే ప్రాజెక్టులు నాలుగు కాలాలపాటు ఉండాలని కాళేశ్వరం బ్యారేజీల వద్దే ప్రత్యేకంగా క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశాం. నిర్మాణ పనులు నాణ్యతతో జరుగుతున్నాయా? లేదా? అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) స్థాయి అధికారి పరిశీలించేలా చర్యలు తీసుకున్నాం. క్వాలిటీ కంట్రోల్ విభాగం ప్రతివారం ప్రభుత్వానికి నివేదికలు సమర్పించేది. ఆ నివేదికల్ని కమిషన్ తెప్పించుకోవాలి.

**బ్యారేజీల నిర్మాణ స్థలాల మార్పు నిర్ణయం ఎవరిది?**

బ్యారేజీల నిర్మాణ స్థలాల మార్పు వ్యాప్కోస్ నివేదిక ఆధారంగా తీసుకున్నదే. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టలేమని నిర్ధారణకు వచ్చిన తర్వాత గోదావరిలో ఏయే ప్రాంతాలు బ్యారేజీ నిర్మాణానికి అనుకూలమని వ్యాప్కోస్‌తో సర్వే చేయించాం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలు బ్యారేజీల నిర్మాణానికి అనుకూలమని వ్యాప్కోస్ నివేదిక ఇచ్చింది. అంతకుముందు హైపవర్ కమిటీ కూడా దీనికి సిఫారసు చేసింది. బ్యారేజీల స్థలాల ఎంపిక పూర్తిగా సాంకేతికమైనదే.



**కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు ఉద్దేశమేంటి?**

భారీ ప్రాజెక్టు కావడంతో నిధులు సమీకరించుకోవడానికి కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశాం. నిధులను సమీకరించడంతోపాటు నిర్మాణ సంస్థలకు నిధుల చెల్లింపు బాధ్యతలు కూడా కాళేశ్వరం కార్పొరేషన్ తీసుకున్నదే. ఆ కార్పొరేషన్ తీసుకునే రుణాలకు ప్రభుత్వం పూచీ ఇచ్చింది. ప్రాజెక్టు వినియోగం ద్వారా సమకూరే నిధులతో ఆ రుణాలు చెల్లించాలని అనుకున్నాం. వివిధ కారణాలతో సాధ్యం కాలేదు.

**పది మందిలో ఎందుకని..!**

కాళేశ్వరం విచారణలో ఇప్పటిదాకా 114 మంది కోర్టు విట్‌నెస్(సీడబ్ల్యూ)గా హాజరుకాగా... వారినందరినీ ఓపెన్‌కోర్టులో కాళేశ్వరం కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. అయితే కేసీఆర్ విషయంలో మాత్రం ముఖాముఖి విచారణ కే కమిషన్ అంగీకారం తెలిపింది. తొలుత ఓపెన్‌కోర్టు కావడంతో 20 మందికి పైగా జర్నలిస్టులు, 10 మంది దాకా అధికారులు, 9 మంది బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే దాదాపు 40 మంది ముందు విచారణ ఎదుర్కోవడం ఇష్టంలేకే ముఖాముఖి విచారణను కేసీఆర్ కోరినట్లు సమాచారం. జ్వరంతోపాటు జలుబు ఉండటంతో ఎక్కువ మంది ఉన్న సమూహంలో ఇబ్బందికరంగా ఉంటుందని కేసీఆర్ కోరడంతో ముఖాముఖి విచారణకు కమిషన్ అంగీకారం తెలిపింది. ఇక 114వ కోర్టు విట్‌నేస్‌గా హాజరైన మాజీ మంత్రి టి. హరీశ్‌రావు మొత్తం 22 ప్రశ్నలకు 18 నిమిషాల్లో జవాబులు చెప్పగా... కేసీఆర్ మాత్రం ఐదారు ప్రశ్నలకు 50 నిమిషాలు తీసుకోవడం గమనార్హం.

**ముగ్గురూ ముగ్గురే!**

కాళేశ్వరం కమిషన్ ముందు 113వ కోర్టు విట్‌నేస్‌గా హాజరైనన మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఏ జవాబులు చెప్పారో... 114వ కోర్టు విట్‌నేస్‌గా హాజరైన టి.హరీశ్‌రావు దాదాపుగా అవే సమాధానాలు చెప్పారు. తాజాగా కేసీఆర్ కూడా అవే జవాబులు చెప్పడంతో ముగ్గురూ ముగ్గురేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముగ్గురికీ కమిషన్ ఏకకాలంలో నోటీసులు పంపగా.. తొలుత ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 5న కేసీఆర్, 6న ఈటల రాజేందర్, 9న హరీశ్‌రావు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఆరోగ్యం బాగాలేనందున తాను 5వ తేదీన విచారణకు హాజరు కాలేనని కేసీఆర్ కమిషన్‌కు నివేదించుకున్నారు. దీంతో 11వ తేదీన రావాలని కమిషన్ తదుపరి నోటీసులు పంపించింది. కానీ, ఈటల రాజేందర్, హరీశ్‌రావును విచారించాకే.. తాను విచారణకు హాజరు కావాలని కేసీఆర్ వేసిన ఎత్తుగడలో భాగంగానే ఇది జరిగిందని అంటున్నారు. కాగా, క్రాస్ ఎగ్జామినేషన్ ప్రారంభం కావడానికి ముందు కేసీఆర్‌తో కమిషన్ ప్రమాణం చేయించింది. ఈ సందర్భంగా ఆయన 'భగవంతుడిపై ప్రమాణం చేసి... నేను చెప్పేవన్నీ నిజాలే. నిజం తప్ప మరేమీ కాదు' అని అన్నారు.

**తొలిసారి కమిషన్ ముందుకు**

కేసీఆర్ తొమ్మిదినరేళ్లపాటు సీఎంగా ఉండగా... రెండు దశాబ్దాల కాలంలో ఒక కమిషన్ ముందు కేసీఆర్ హాజరుకావడం ఇదే తొలిసారి. కాగా, కేసీఆర్‌కు విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున బీఆర్‌కే భవన్‌కు తరలివచ్చాయి. దాంతో పోలీసులు ఉదయం 7 గంటల నుంచే అక్కడ భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. విచారణ మొదలైనప్పటి నుంచి కేసీఆర్ కమిషన్ కార్యాలయం నుంచి వెళ్లేదాకా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ... నిరసన తెలిపారు. కేసీఆర్ తనయుడు కేటీఆర్ బీఆర్‌కే భవన్ ముందు నిరసనలకు నాయకత్వం వహించగా.. మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి కేసీఆర్ వెంట ఉన్నారు.



# పిల్లల కిలకిలలతో బడిబాట మొదలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కొత్త విద్యా సంవత్సరం మొదలవుతోంది. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గురువారం బడులు తెరుచుకోనున్నాయి. పల్లె, పట్నం తేడా లేకుండా అన్ని చోట్లా హడావుడి కనిపిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు బడులను అలంకరిస్తున్నారు. స్టేషనరీ, యూనిఫామ్ షాపులు, షూస్ అమ్మే దుకాణాలు కిక్కిరిసిపోతున్నాయి. ఆటోలు, బస్సులు విద్యార్థుల కోసం సిద్ధమవుతున్నాయి. అధికారుల్లోనూ హడావుడి మొదలైంది. వసతి గృహాలకు వెళ్లే విద్యార్థులు పెట్టేబేడాతో సన్నద్ధమవుతున్నారు.

టీచర్లు తమ స్కూళ్లలో రిజిస్టర్లు, మౌలిక వసతులపై దృష్టి పెట్టారు. ఉన్నతాధికారులు వాట్సాప్ మెసేజీలతో ప్రభుత్వ టీచర్లను అప్రమత్తం చేస్తున్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కలిపి 41,354 స్కూళ్లలో సందడి వాతావరణం కనిపించబోతోంది. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు కలిపి మొత్తం 62 లక్షల మంది విద్యార్థులు బడులకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

మరో పక్క వారం రోజుల్లో ప్రభుత్వ టీచర్ల సర్దుబాటు చేపడతామని అధికారులు అంటున్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్లు ఉండేలా చేస్తామంటున్నారు. తక్కువ విద్యార్థులున్న చోట ఎక్కువ మంది టీచర్లు ఉంటే, వారిని టీచర్లు తక్కువగా ఉండి, విద్యార్థులు ఎక్కువగా ఉన్న స్కూళ్లకు పంపుతారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 3 వేల మందికి పైగా టీచర్లను సర్దుబాటు చేయాలని భావిస్తున్నారు.

# తత్కాల్ రైలు టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఓటీపీసీ బుకింగ్ సమయంలో వినియోగదారులు ఇచ్చిన మొబైల్ నంబర్‌కు సిస్టమ్ ద్వారా పంపబడుతుందని పేర్కొంది. జులై 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. తత్కాల్ బుకింగ్ విండో తొలి అర్ధగంటలో భారతీయ అధీకృత టికెటింగ్ ఏజెంట్లు రైలు టికెట్లను బుక్ చేసుకునేందుకు అనుమతి ఉండదని సర్క్యులర్‌లో పేర్కొంది. అరగంట ఆలస్యంగా టికెట్లు బుక్ చేసుకోవచ్చని పేర్కొంది. ఏసీ రైలు టికెట్లు ఉదయం 10 గంటలకు తత్కాల్ టికెట్లు ఓపెన్ అవుతుండగా.. ఏజెంట్లకు ఉదయం 10.30 గంటలకు నుంచి.. నాన్ ఏసీ టికెట్ల ఉదయం 11 గంటలకు బదులుగా.. 11.30 గంటల నుంచి బుక్ చేసేందుకు అనుమతి ఉంటుందని చెప్పింది. ఈ మేరకు అన్ని జోనల్ రైల్వేలకు సమాచారం ఇవ్వాలని రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సెంటర్ (జRIూ), IRజుజ ని మంత్రిత్వశాఖ ఆదేశించింది. ఈ మార్పులను సాధారణ ప్రజలపై వివిధ మాధ్యమాల ద్వారా విస్తృతంగా



ప్రచారం చేయాలని సూచించింది.వాస్తవానికి భారతీయ రైల్వేలో తత్కాల్ టికెట్లకు విపరీతమైన డిమాండ్ ఉన్నది. అత్యవసర సమయాల్లో ప్రయాణాలు చేసే వారి కోసం రైల్వేశాఖ తత్కాల్ టికెట్లను తీసుకువచ్చింది. అయితే, పలువురు దళారులు, బుకింగ్ ఏజెంట్లు దుర్వినియోగం చేస్తున్నట్లు రైల్వే శాఖ గుర్తించింది. టికెట్ల యూజర్లకు దక్కకుండా క్షణాల్లోనే కోటా ముగుస్తుండడంతో రైల్వేశాఖ ఈ విషయంలో దృష్టి సారించింది. ఇందులో భాగంగా దళారులు, ఏజెంట్లకు అడ్డుకట్ట వేసేందుకు కొత్తగా నిబంధనలు తీసుకువచ్చింది. ఇందులో భాగంగా ఆధార్‌ను తప్పనిసరి చేయడంతో పాటు ఆధార్ ఓటీపీ వెరిఫికేషన్ ప్రక్రియ అమలులోకి తీసుకువచ్చింది

# తెలంగాణ కొత్త మంత్రుల శాఖలు ఇవే

(మొదటి పేజీ తరువాయి)

అడ్లూరి లక్ష్మణ్ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ కాగా, ఎవరికి ఏ శాఖ కేటాయిస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ అధిష్టానం పెద్ద కసరత్తే చేసింది. పార్టీలో సీనియార్టీ, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి, ఏ శాఖ కట్టబెట్టాలన్న దానిపై ఓ నిర్ణయానికి వచ్చింది. శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పార్టీ అధిష్టానం పెద్దలతో వరుసగా భేటీ అయ్యారు. శాఖల కేటాయింపు అంశంపై చర్చించేందుకు సోమవారం ఢిల్లీ వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్‌లో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన



ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటన్నర పాటు శాఖల కేటాయింపుపై చర్చించారు. అనంతరం నిర్ణయం తీసుకున్నారు.





# సామాజిక న్యాయంతోనే శాఖల కేటాయింపు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

'కర్ణాటకలో చేపట్టే కులగణన అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చా. రాష్ట్రంలో మంత్రులకు శాఖల కేటాయింపుపై పెద్దగా చర్చ జరగలేదు. డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు లేకుండా శాఖల కేటాయింపుపై ఎలా చర్చిస్తాం? తెలంగాణ చేసింది కేవలం కులగణన సర్వే మాత్రమే కాదు. సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, విద్య అంశాల సర్వే. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి వ్యక్తిగత డేటా పూర్తిగా మా వద్ద ఉంది. 97 శాతం మంది సర్వేలో పాల్గొన్నారు. సర్వే చేయడంతో ఆగిపోకుండా ఆ మేరకు సామాజిక న్యాయంతో రాష్ట్ర కేబినెట్ కూర్పు చేశాం. చరిత్రలోనే తొలిసారి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ జనాభాలో 15 శాతం ఉన్న ఎస్సీలకు 27 శాతం పదవులిచ్చాం. 4 మంత్రి పదవులతో పాటు స్పీకర్ పదవి ఎస్సీలకిచ్చాం. ఎస్టీలకు ఒక మంత్రి పదవి, డిప్యూటీ స్పీకర్ అవకాశం ఇచ్చాం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 8 మంది రెడ్లు, 4 వెలమలకు మంత్రులుగా అవకాశమిచ్చి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేవలం మూడు మంత్రి పదవులే ఇచ్చారు..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పార్టీ అధిష్టానంతో



భేటీ నిమిత్తం మూడ్రోజుల కిందట ఢిల్లీ వచ్చిన సీఎం.. బుధవారం తన అధికారిక నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

**స్థానిక సంస్థల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు**

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా అమలు చేస్తాం. ఈ మేరకు ఇతర పార్టీలను కూడా కోరతాం. కేంద్రం ఆమోదిస్తే అధికారికంగానూ అమలు చేస్తాం.కులగణన ఆధారంగా నిమ్న వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే విషయమై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీని నియమించాం. ఆ కమిటీ సిఫారసుల మేరకు ముందుకు వెళతాం. స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టులో కేసులు తేలిన వెంటనే నిర్వహిస్తాం.

**ప్రక్షాళన ప్రచారంలో నిజం లేదు**

పాత మంత్రుల్లో ఎవరైనా తమకు పనిభారం ఎక్కువగా ఉందని చెబితే, వారి శాఖల మార్పుపై నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్ర మంత్రివర్గంలోకి కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను పంచుతా. శాఖల ప్రక్షాళనపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. నా వద్ద 12 శాఖలు ఉన్నాయి. వీటినే కొత్త మంత్రులకు పంచాలని భావిస్తున్నా. మిగతా వారివద్ద ఏయే శాఖలున్నాయి, ఎక్కువ శాఖలున్న మంత్రులు ఎవరిపైనైనా పని భారం ఉందా? అన్న దానిపై చర్చిస్తాం. ఎవరైనా పనిభారం ఉందంటే శాఖలను మారుస్తాం. హైదరాబాద్‌లో అందరితో మాట్లాడి నిర్ణయం చేస్తాం.

**'కాళేశ్వరం'పై రెండ్రోజుల్లో ప్రజల ముందుకు..**

కాళేశ్వరం అక్రమార్కులపై కచ్చితంగా చర్యలుంటాయి. రెండ్రోజుల్లో హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి కాళేశ్వరంపై నా అభిప్రాయాన్ని, గతంలో జరిగిన తప్పిదాలను ప్రజల ముందు ఉంచుతా. కాళేశ్వరం ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఏటీఎంలా మార్చుకుందని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఆరోపణలు చేస్తే, ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ మాత్రం కాళేశ్వరంలో అంతా బాగానే ఉందని చెప్పడం ఏంటి? రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే వంద శాతం అడ్డంకి.

తెలంగాణ సమస్యలపై ఆయన కేంద్ర కేబినెట్‌లో ఒక్కసారైనా మాట్లాడారా? రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదు. నిర్మలా సీతారామన్ చెన్నైకి, ప్రహ్లాద్ జోషి కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారు. అలాంటిది తెలంగాణ మెట్రోకు కిషన్‌రెడ్డి ఎందుకు అడ్డుపడుతున్నారు? కేటీఆర్ వ్యతిరేకిస్తున్నారు కాబట్టే కిషన్‌రెడ్డి కూడా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై రివ్యూ జరుపుతానంటే హైదరాబాద్ సచివాలయంలో లేదంటే.. ఢిల్లీలో.. ఎక్కడైనా అధికారులతో కలిసి సమీక్షకు నేను రెడీ.

**కేసీఆర్ ఫ్యామిలీ రాష్ట్రానికి శత్రువులు**

కేసీఆర్ కుటుంబం రాష్ట్రానికి దుష్మన్లు (శతువులు). వారిని, బీఆర్ఎస్ నేతలను నేను ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేది లేదు. కేసీఆర్ ఫ్యామిలీ కొరివి దెయ్యాల ఫ్యామిలీ అని గతంలోనే చెప్పా. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అసెంబ్లీ రౌడీ సినిమాలో 'బాషా'బ్యాచ్ లాంటివాళ్ళు. వాళ్ల కుటుంబ పంచాయితీ ఆ సినిమా మాదిరిగానే ఉంది. మీడియా దృష్టి తమ వైపు తిప్పుకునేందుకు డ్రామాలు ఆడుతున్నారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని కవిత చెప్పింది. ఇప్పటి వరకూ దానిపై కేసీఆర్ మాట్లాడలేదు.



## వెల్టూర్ గ్రామవాసికి రెండున్నర లక్షల ఎల్ఓసి మంజూరు

- అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు
- రామచంద్రయ్య బాధిత కుటుంబ సభ్యులు

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందరం మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన ఉప్పరి రామచంద్రయ్య మనవడు ఉప్పరి ఆంజనేయులు రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆంజనేయులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి 2.50.000/ రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంగళవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు కార్యాలయ సిబ్బంది రెండున్నర లక్షల ఎల్ఓసి నీ అందజేస్తారు. ఈ సందర్భంగా ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, అలాగే ఎల్ఓసి పత్రం మంజూరుకు కృషి చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి, సహకరించిన గ్రామం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వివేక్, వడ్డే శేఖర్,రామచంద్రయ్య, సాక కృష్ణయ్య, ఎండీ సాదిక్,బాధిత కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.



## నమిండ్ల శ్రీనివాస్‌కు శుభాకాంక్షల వెల్లువ

**హసన్‌పర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నమిండ్ల శ్రీనివాస్ నియామకమైన సందర్భంగా హసన్‌పర్తి మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అంచనాలకు అనుగుణంగా పనిచేస్తానని తనపై పెట్టిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్ల దుర్గ రామ్, బొక్క కుమార్, బోడా యుగంధర్, పుల్ల నరేష్, మేకల సిద్దు, దుబాల భాస్కర్, మేకల యుగంధర్, మౌటం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ పై బడి బాట ప్రచార కార్యక్రమం...

- ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



టూ వీలర్ వాహనంపై బడిబాట కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రచారం చేస్తున్న కల్లూరు మండలం చెన్నూరు గ్రామ ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం కల్లూరు మండలం ఓబుల్ రావు బంజర గ్రామంలో పర్యటించి మూతబడిన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పునః ప్రారంభించి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డుపై టూ వీలర్ వాహనం ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడిని గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రభుత్వ బడి, మీ పిల్లలను మీ ఊరి ప్రభుత్వ బడి లోనే చేర్పించండి అనే మంచి నినాదంతో వినూత్న రీతిలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పిల్లలు చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పిడమర్తి రవికి నామినేటెడ్ పదవి ఇవ్వాలి

- మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాల్గొన్న డాక్టర్ పిడమర్తి రవికి నామినేటెడ్ పదవి ఇవ్వాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.
బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ — మలిదశ తెలంగాణ ఉద్యమంలో 125కు పైగా కేసులు ఎదుర్కొంటూ ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన రవి, 'తెలంగాణ విద్యార్థి జేఏసీ'ను ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు, ప్రజాసంఘాలు, వివిధ వర్గాలను ఐక్యపరిచి ఉద్యమాన్ని ముందుకు నడిపారని వివరించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్రను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆయన సేవలకు గుర్తింపుగా నామినేటెడ్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా న్యాయబద్ధంగా వ్యాపారం నిర్వహించాలి ...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**






ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా న్యాయబద్ధంగా మహిళా సంఘాలు వ్యాపారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
బుధవారం ఖమ్మం నగరంలో ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మహిళా మార్ట్ నిర్వహణలో మహిళలు ఎదుర్కొన్న అనుభవాలను, ఇంకా ప్రభుత్వ పరంగా ఏమైనా సౌకర్యాలు కావాలని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం విస్తరించేందుకు కొత్త, కొత్త ఆలోచనలు, కొనుగోలుదారులకు అవసరమైన ఉత్పత్తులను ఉంచే విధంగా ఏర్పాటు చేస్తూ వారి యొక్క సలహాలను తీసుకోవాలని మహిళా సభ్యులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కల్తీలేని నాణ్యమైన పదార్థాలు సరసమైన ధరలకు ఖమ్మం మహిళా మార్ట్ లో లభిస్తాయనే నమ్మకం ప్రజలలో ఏర్పడుతున్నదని, దానిని నిలబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన దగ్గర ప్యాకింగ్ కూడా అద్భుతంగా జరుగుతుందని, ఇదే విధానం కొనసాగించాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించుకొని మీరు మాత్రమే నిర్ణయించాలని అన్నారు. ఒక ర్యాక్ లో మహిళా సంఘాలు తయారు చేసే పదార్థాలను ప్రత్యేకంగా పెట్టాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ నుంచి వచ్చే లాభాలతో వ్యాపార విస్తరణకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనారోగ్యం కల్గించే పదార్థాలు మన మహిళా మార్ట్ లో అమ్మడానికి వీలు లేదని, విస్తరాకులు సన్న రకమైన ప్లాస్టిక్ లేనివి విక్రయించాలని అన్నారు.
మహిళలపై అపారమైన నమ్మకంతో అవకాశం కల్పించామని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో స్టాక్ ఎంట్రీ, ఇతర పనులు చేసేందుకు రెండు కంప్యూటర్, ప్రింటర్ లతో ఏర్పాటు చేయాలని, అవసరమైన సామాగ్రి ని కలెక్టరేట్ నుంచి అందిస్తామని అన్నారు. బ్యాగ్ డిపాజిట్, పాదరక్షలు కోసం మహిళా ప్రాంగణం బయట ఒక ర్యాక్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ఇతర లోగో పదార్థాలు అమ్మవద్దని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ కు మరింత మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగ్స్ వాడాలని అన్నారు.
అనంతరం ఖమ్మం మహిళా మార్ట్ లో కొన్ని పదార్థాలు, పిండి వంటలను కొనుగోలు చేసి కలెక్టర్ ఫోన్ పే ద్వారా బిల్ చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాలను అరికట్టేందుకే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు

- ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**





జాతీయ రహదారి 163ను ప్రమాద రహితంగా మార్చడం ప్రధాన లక్ష్యమని, గత పాలనలో జరిగిన నిర్లక్ష్యమే ఈ మార్గంలో అనేక ప్రాణ నష్టాలకు కారణమైందని, వాటిని సరిచేసేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య తెలిపారు.
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, ఘనపూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాలలో పాదచారుల భద్రత దృష్ట్యా నిర్మించనున్న ఐదు ఫుట్ ఓవర్ బ్రిడ్జులకు సంబంధించి స్థలాలను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు. చిన్నపెండ్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను కూడా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ, హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి జనగామ నుండి కరుణాపురం వరకు సరైన రహదారి భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగినట్టు తెలిపారు. ప్రమాద ప్రాంతాలను గుర్తించి సురక్షిత చర్యలు తీసుకోవాలని కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తులు పంపినట్లు పేర్కొన్నారు.
ఈ ప్రయత్నాల నేపథ్యంలో, నిడిగొండ నుంచి కరుణాపురం వరకు ఐదు ఫుట్ ఓవర్ బ్రిడ్జులను రూ.5.29 కోట్లతో మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించనున్నారు. అలాగే చాగల్ నుంచి కరుణాపురం వరకు రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణానికి రూ.71.60కోట్లతో మంజూరు లభించిందని వెల్లడించారు. రెండవ దశలో చాగల్ నుంచి జనగామ వరకు సర్వీస్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదాలను అరికట్టి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ భాను ప్రసాద్, టెక్నికల్ ఆఫీసర్ లింగయ్య, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డీఈ సతీష్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**





ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణలోని నిరుపేద కుటుంబాలకు నేడు సొంత ఇంటి కల నెరవేరిందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలంలోని కన్మనూర్, బలీద్ పల్లి, చిన్న మునగాల్చేడ్, పెద్ద మునగాల్చేడ్, గ్రామాలతో పాటు పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూర్, చిలక టోని పల్లి గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, వనపర్తి మునిసిపాలిటీ, వనపర్తి మండలం, గోపాల్పేట మండలం, రేవల్లి మండలం, ఏదుల మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ మండలాలలో ఏర్పాటుచేసిన సమావేశాల్లో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇల్లు లేని నిరుపేదలు దగాపడ్డారని డబల్ బెడ్రూంలు కట్టిస్తామని నీటిమీద రాతలాంటి మాయ మాటలు చెప్పి మోసపుచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు.పదేళ్ల పాలనలో సంవత్సరానికి గ్రామానికి ఒక 5 ఇల్లు ఇచ్చుకుంటూ పోయిన నేటికీ గ్రామాలలో ఇంత మంది ఇల్లు లేని లబ్ధిదారులు ఉండేవారు కాదని ఆయన పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 173 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.బుధవారం ఒకేరోజు 1913 ఇండ్లకు గాను దాదాపు 96 కోట్ల 65 లక్షల రూపాయలు పిలువగల ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశామని ఎమ్మెల్యే చెప్పారు.అడ్డాకల్ మండలం నాలుగు గ్రామాలు, పెద్దమందడి మండలం రెండు గ్రామాలకు సంబంధించి 99 మంది. వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి 575 మంది,వనపర్తి మండలానికి సంబంధించి 453 మంది,గోపాల్పేట మండలానికి సంబంధించి 419 మందికి రేవల్లి మండలానికి సంబంధించి 205 మందికి ఏదుల మండలానికి సంబంధించి 162 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచామని ,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని,రూ 500 కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని,రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని,సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ రైతు భరోసా ఇస్తున్నామని,రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని,రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి శ్రీమంతులు తినే సన్నబియ్యం ని ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామనన్నారు. రానున్న సర్పంచ్ ఎంపిటిసి, జడ్పిటిసి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడే వ్యక్తులను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి కుంటుపడకుండా జరుగుతుందని ,ఇతరులకు ఓటు వేస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని వాళ్లు గెలిచిన మూడేళ్ల వరకు నేనే ఎమ్మెల్యేగా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని వారు గెలవడం ద్వారా ఒరిగేదేమీ లేదని ఎమ్మెల్యే అన్నారు.గ్రామాలలోని ప్రతి ఒక్కరూ సర్పంచ్లను ఎంపీటీసీలను, జడ్పీటీసీలను ఎంపీపీలను కాంగ్రెస్ పార్టీ వారిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. గోపాల్పేట, రేవల్లి, ఏదుల గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ముహూర్తం చేశారు. కార్యక్రమంలో వివిధ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడం పై శిక్షణ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడం పై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులు ఆర్. మాధిలేటి ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగింది.
ఈ శిక్షణ కార్యక్రమంలో విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా బయటపడవచ్చు, సిపిఆర్ ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత వంటి అంశాలను పూర్తిస్థాయిలో వివరించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్రలు, గ్రామీణ అభివృద్ధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## భట్టికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జీ ఝాన్సీరెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పదవి లభించిన నేపథ్యంలో, ఆయనతో పాటు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లుపల్లి భట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు కొత్త పదవుల కల్పన ప్రోత్సాహకరమని, భవిష్యత్‌లో సమష్టిగా పార్టీని బలోపేతం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.





## ‘అమ్మ మాట.. అంగన్వాడి బాట’ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

- చిన్నారులకు అక్షరాభ్యాసం
- మంత్రివర్యుల ప్రత్యేక సహభాగిత
- ఎగ్ బిర్యానీతో ప్రత్యేక విందు
- మంత్రితో పిల్లల భోజన వేడుక

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

ములుగు జిల్లా కేంద్రంలో ‘అమ్మ మాట - అంగన్వాడి బాట’ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కలిసి బుధవారం ప్రారంభించారు. “ఆట పాటల ఒడి - అంగన్వాడి బడి” అనే నినాదంతో నిర్వహించిన ర్యాలీకి మంత్రి స్వయంగా నాయకత్వం వహించారు. వేసవి సెలవుల అనంతరం తిరిగి ప్రారంభమవుతున్న అంగన్వాడీ కేంద్రాల్లో బడిగంట మోగించి ప్రారంభాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి అభిరుచులు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రారంభ కార్యక్రమంలో చిన్నారులకు ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ వడ్డించగా, మంత్రి స్వయంగా చిన్నారులతో కలిసి భోజనం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారి భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయని, ఇవి పిల్లలకు చదువు, పోషణ, అభివృద్ధి పరంగా కీలకంగా ఉంటాయని పేర్కొన్న సీతక్క, మెరుగైన సేవలందించేందుకు అధికారులను ఆదేశించారు.

# ధర్మసాగర్‌లో బడిబాట ర్యాలీ

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు మరియు మండల పరిషత్ బాలికల, బాలుర ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మురళి, ధర్మ ప్రకాష్, స్వర్ణలత, భాగ్యలక్ష్మి నేతృత్వంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామ ప్రధాన వీధులలో ఈ ర్యాలీ చేపట్టారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మెరుగైన సదుపాయాలు, గుణాత్మక విద్యను వివరిస్తూ విద్యార్థులు చేత ప్లే కార్డులతో ప్రదర్శనలు ఇచ్చారు. ఇది గ్రామ ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది.





ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే విద్యార్థులకు మంచి విద్య అందుబాటులో ఉంటుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు మరియు సమాజానికి తెలియజేయడమే ర్యాలీ ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని వారు సూచించారు.

## విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో ఏర్పాట్లను పూర్తి చేయాలి

**-హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

2025-26 విద్యా సంవత్సరం గురువారం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని గురుకుల విద్యాలయాల్లో తగిన ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా గురుకుల డిగ్రీ కళాశాలల్లో అందుబాటులో ఉన్న కోర్సులకు సంబంధించిన ప్రచార పోస్టర్ను ఆవిష్కరించారు. డిగ్రీ గురుకులాల్లో అందిస్తున్న కోర్సులపై అవగాహన కల్పించి విద్యార్థులను చేర్పించేందుకు యత్నించాలని సూచించారు. నాణ్యమైన బోధన, వసతులు, ప్రాంగణ ఎంపికలు, కెరీర్ గైడెన్స్, క్రీడలు, జాతీయఅంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం వంటి అంశాలను విశదీకరిస్తూ విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. వసతుల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.





**ఐఐటీ ప్రవేశాల్లో మడికొండ విద్యార్థినికి ఉత్తమ ర్యాంకు**

మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సింధుజ జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 336వ ర్యాంకు సాధించింది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ మరియు జిల్లా సమన్వయ అధికారి ఉమామహేశ్వరి కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థిని ప్రతిభను ప్రదర్శిస్తూ రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని సాధించిన విజయాన్ని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు.

ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.

తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్‌కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.







## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జూన్ 21, 2025న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుష్ విభాగం హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలపై పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాలోని ఉపయోగాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అందరూ కలిసి యత్నించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగ నోడల్ అధికారులు డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ డావి శోభారాణి, డాక్టర్ భానుకుమార్, యోగా శిక్షకులు ప్రభు చైతన్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల పరిశుభ్రతపై స్కావెంజర్లకు శిక్షణ

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచడం స్కావెంజర్ల బాధ్యత అని పాఠశాల అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మసాగర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న 18 ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలకు చెందిన గౌరవ వేతన స్కావెంజర్లకు శిక్షణ శిబిరం నిర్వహించారు. బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి స్కూల్ కాంప్లెక్స్ ఇంచార్జ్ ధర్మ ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుడు శ్యాంసుందర్ శిక్షణా నిపుణుడిగా వ్యవహరిస్తూ పాఠశాల గదులు, వరండాలు, ఆటస్థలం, మరుగుదొడ్లు మొదలైన అన్ని విభాగాల పరిశుభ్రత విషయంలో స్కావెంజర్లు చేపట్టాల్సిన చర్యలపై విపులంగా వివరించారు.

కార్యశాలలో స్కావెంజర్లకు శాస్త్రీయ పద్ధతుల్లో శుభ్రత నిర్వహణ పద్ధతులు, అవసరమైన సామగ్రి వినియోగం తదితర అంశాలపై తత్సంబంధిత సూచనలు ఇవ్వబడినట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా పాఠశాల పరిసరాల్లో ప్రయోగాత్మకంగా శుభ్రత పనులు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, పద్మజతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి గణేష్

**బాల్కొండ,తెలంగాణ ముచ్చట్లు:**

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి బుధవారం వెల్లడించారు.

ఇందుకు స్పందించిన కొత్తపల్లి గణేష్ తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి తదితరులపై కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

బీజేవైఎం పదవి సాధనలో మద్దతుగా నిలిచిన ఏబీవీపీ మాజీ కార్యకర్త, బీజేపీ సీనియర్ నేత కమల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ - హిందూ ధర్మం, దేశ రక్షణ, రైతుల హక్కులు, నిరుద్యోగుల సమస్యలు, పేద బడుగు బలహీన వర్గాల



సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. బీజేపీని స్థానికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి విజయాన్ని సాధించాలన్నదే లక్ష్యమని వెల్లడించారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా సాగుతుందని పేర్కొంటూ, నిజామాబాద్ ఎంపీ అరవింద్, బాల్కొండ నియోజకవర్గ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, అన్నపూర్ణమ్మ నాయకత్వంలో పని చేస్తామని తెలిపారు.

## జస్టిస్ పినాకి చంద్ర ఘోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి విచారణ జరిపే కమిషన్ చైర్మన్‌గా నియమితులైన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ బుధవారం హనుమకొండకు చేరుకున్నారు. ఆయన హరిత కాకతీయ హోటల్‌లో బస చేయగా, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ జస్టిస్ ఘోష్‌కు మొక్కను అందించి



సాదరంగా స్వాగతం తెలిపారు. అధికారిక మర్యాదలకనుగుణంగా నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## ట్రాక్టర్ల తాళాలను అప్పగించిన పంచాయతీ కార్యదర్శులు

**దేవరుప్పుల,తెలంగాణ ముచ్చట్లు:**

దేవరుప్పుల మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ట్రాక్టర్ల నిర్వహణ ఆర్థికంగా భారంగా మారిందని తెలియజేస్తూ, పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధికారులకు అప్పగించారు. మండలకేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ సురేష్ కుమార్‌కు ట్రాక్టర్ల తాళాలను కార్యదర్శులు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు శివారెడ్డి, శ్రీకాంత్, అనిల్, అమరేందర్, అంజలి, వాణిశ్రీ, సంధ్యారాణి, ఉపేందర్, మధు, స్వప్న, వెంకటేశ్వర్లు, నసీరుద్దీన్, దినేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు సంఘీభావంగా స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం రామకృష్ణారావు భవన్‌లో జరిగిన కమిషన్ విచారణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు సంఘీభావం తెలిపేందుకు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, తన అనుచరులతో బిఆర్కే భవన్ వద్దకు చేరుకున్నారు. కేసీఆర్‌కు మద్దతుగా హాజరైన వారు పార్టీ పట్ల తమ నిబద్ధతను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి,తాటికొండ సురేష్,మాచర్ల గణేశ్, వై.కుమార్,గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇదేళ్లలోపు చిన్నారుల్ని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలి

- **ఈ-చదువుతోపాటు పోషణకు అంగన్వాడీలు కేంద్ర బిందువులు**
- **-హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా వ్యాప్తంగా 0-5 సంవత్సరాల వయస్సున్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. బుధవారం భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామంలో ఐదో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. చిన్నారులు నేర్చుకున్న పాటలు, పాఠ్యాంశాలను వినిపించారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి కేంద్రంలో చేపట్టిన కార్యక్రమాలపై కలెక్టర్‌కు వివరాలు ఇచ్చారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమాన్ని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు పెంచేందుకు "అమ్మ మాట - అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యతో పాటు సరైన పోషణాహారం అందించబడుతున్నదన్నారు. చిన్నారులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారం, స్కూల్ యూనిఫామ్స్ వంటి అవసరాలను ఉచితంగా అందిస్తున్నదని వివరించారు. పిల్లల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు గుర్తించి, దానికి అనుగుణంగా ఆహారం అందించేందుకు శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లల బరువు, ఎత్తు వంటి విషయాల్లో తల్లిదండ్రులు కూడా చొరవ చూపాలన్నారు. అంగన్వాడీ టీచర్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి భోజనం చేశారు. ఆవరణలో మొక్క నాటి నీరు పోశారు. అదే ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలి....

- **కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**




చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై), జల్ జీవన్ మిషన్ (జె.జె.ఎం) ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.

ఖమ్మం జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై. క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ సంజీత్ మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సరఫరా చేసే నీటి నాణ్యత చాలా బాగా ఉందని, రెగ్యులర్ గా శుద్ధి చేసిన త్రాగునీరు ప్రజల ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నందుకు వారు కూడా చాలా సంతోషంగా ఉండటం గమనించామని అన్నారు. ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, ప్రజలకు సరఫరా చేసే మంచినీటి నాణ్యత ను గ్రామ పంచాయతీ పరిధిలో రెగ్యులర్ గా పరీక్ష చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చివరి ఇంటి వరకు త్రాగు నీటి సరఫరా అవుతుందా, అక్కడ నీటి నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలు గ్రామపంచాయతీ ద్వారా పర్యవేక్షించాలని అన్నారు.

ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తయారు చేసిన డిపిఆర్ లక్ష్యాల ప్రకారం ఆయకట్టుకు సాగునీరు అందుతుందా లేదా పరిశీలించాలని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడం వల్ల రైతులకు వచ్చిన అదనపు ఆదాయం, సాగు పద్ధతులలో మార్పు, మారిన పంటలు వంటి అంశాలపై స్టడీ చేసి రిపోర్టు అందించాలని ఆయన సూచించారు.

ఖమ్మం జిల్లా పరిధిలో నీటిపారుదల ప్రాజెక్టు సాగునీరు సరఫరా కోసం పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసేందుకు కేంద్రం సహకరిస్తుందని, కేంద్రం నుంచి ఎటువంటి సహాయం కావాలో ప్రణాళికలు తయారు చేసి ప్రతిపాదనలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 7 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమికి గాను, 4.5 లక్షల ఎకరాలకు నీటిపారుదల వ్యవస్థ క్రింద ఆయకట్టు ఉందని అన్నారు. సన్న రకం వడ్ల సాగుకు ప్రభుత్వం బోనస్ ఇస్తున్న నేపథ్యంలో వరి పంట విస్తీర్ణం పెరుగుతున్నదని అన్నారు.

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గత ఏడాది 5 వేల ఎకరాల నుంచి 35 వేల ఎకరాలకు పెరిగిందని, జిల్లాలో 3 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో స్టోరేజ్ వాటర్ లేవని, కేవలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు, నూతన ఆయకట్టు సృష్టించేందుకు ప్రస్తుతం గోదావరిపై సీతారామ ఎత్తిపోతల పథకం పనులు జరుగుతున్నాయని అన్నారు.

గత ఏడాది వచ్చిన వరదల కారణంగా మారుమూల ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ కొంత మేరకు దెబ్బతినడంతో లోకల్ సోర్స్ ద్వారా అక్కడ త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా 60 జనావాసాలకు అవసరం మేరకు త్రాగు నీటి సరఫరా చేయలేకపోతున్న కారణంగా ఆ ప్రాంతాల్లో లోకల్ సోర్స్ వాడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సి.జి.డబ్ల్యూ.బి. టెక్నికల్ అధికారి టి. మాధవ్, సి.డబ్ల్యు.సి. టెక్నికల్ అధికారి రూపేష్, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ డి.వి. రమేష్‌బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శివధర్మ తేజ, మిషన్ భగీరథ ఎస్.ఈ. శేఖర్ రెడ్డి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.. నమ్మకం ఉంచి పిల్లలను పంపాలి....

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని ఓబుల్ రావు బంజర గ్రామంలో గతంలో మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల సమక్షంలో పండుగ వాతావరణంలో బడి పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఇక్కడ విద్య అందిస్తున్నామని అన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రైవేటు వ్యవస్థలో నాణ్యమైన విద్య లభించడం లేదని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు దక్కాలని, దీనికి విద్య ఒకటే మార్గమని అన్నారు. ఖమ్మం జిల్లాలో 1500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన ఆంగ్ల భాష విద్య అందిస్తామని, దీని కోసం అవసరమైన శిక్షణ ఉపాధ్యాయు లకు అందించామని అన్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో వారం రోజులలో ప్రహారీ గోడ, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 91 శాతం అని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నాయని కలెక్టర్ గుర్తుచేశారు. మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఒక సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి పిల్లలను పంపాలని, వారిలో స్పష్టమైన మార్పు కనిపించని పక్షంలో మళ్ళీ ప్రైవేట్ కు పంపాలని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలకు అవకాశం కల్పించాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కల్లూరు మండలంలో మూతబడి పునః ప్రారంభించుకున్న పాయాపూర్, లక్ష్మీపురం, ఓబుల్ రావు బంజారా పాఠశాలల రినోవేషన్ కోసం 10 లక్షల రూపాయల చెక్కును కల్లూరు ఆర్డీవోకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు.



అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంత మంది విద్యార్థులు అంగన్వాడీ కి వస్తున్నారు తదితర వివరాలను ఆరా తీశారు. పోషక లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లల ఎత్తు, బరువు, వయసుకు తగ్గట్టు ఉందో లేదో నిరంతరం చెక్ చేసుకోవాలని, అంగన్వాడీకి కావలసిన సౌకర్యాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, ఎంపీడీఓ., ఎం.ఈ.ఓ. పి. నివేదిత, సి.డి.పి.ఓ. సి.హెచ్. నిర్మలా జ్యోతి, సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్ ఐ.వరలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ పథకంలో లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరులో జరుగుతున్న నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్, లబ్ధిదారు కనకలక్ష్మితో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను ఎక్కడి నుండి తీసుకుంటున్నారో, వ్యయం ఎంతయ్యిందో, మహిళా సంఘం ద్వారా సహాయ సహకారాలు పొందుతున్నారో తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘం ద్వారా సమకూర్చుకున్నట్టు లబ్ధిదారు తెలిపారు. ఇంటి నిర్మాణానికి నిధులు దశలవారీగా మంజూరు అవుతాయని, అందుకే పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ప్రైస్ కమిటీ ఏర్పాటు చేయాలని, మేస్త్రీలతో సమావేశం నిర్వహించి పనుల పురోగతిపై సమీక్షించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ శాఖ అధికారులు సిద్ధార్థ నాయక్, రవీందర్, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## పీవీ విజ్ఞాన కేంద్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- **వంగరలో నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**
- **-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో పనుల పురోగతిని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. పర్యాటక శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ధన్‌రాజ్ నుంచి నిర్మాణ పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెయింటింగ్, ప్లంబింగ్, డోర్లు వంటి శేష పనులను రెండు వారాల్లో పూర్తిచేయాలని సూచించారు. విజ్ఞాన కేంద్ర ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు మొక్కల్ని నాటాలని, గ్యాలరీలో ఫర్నిచర్, ఫోటోలు, జ్ఞాపకాలను ఏర్పాటు చేయాలన్నారు.



పీవీ విజ్ఞాన కేంద్రం లక్ష్యం, ఆకృతి, ప్రాముఖ్యతను వివరిస్తూ సమాచార బ్రోచర్లు సిద్ధం చేయాలని ఆమె పేర్కొన్నారు. నిర్మాణానికి అనుబంధంగా ఏర్పాటు చేయనున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించేందుకు వారికి ఒక వారం రోజుల్లో శిక్షణ కల్పించాలని అధికారులను ఆదేశించారు. క్యాంటీన్‌లో అందించే ఆహార పదార్థాలు, నిర్వహణ విధానం వంటి అంశాల్లో మహిళా సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ పరిశీలనలో పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏఈ జీవన్ రెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# మహోద్యమంలా వనమహోత్సవం!

(మొదటి పేజీ తరువాయి)




నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడిరచారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్యశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు చెప్పారు.



# జులై చివరి నుంచి ఎస్ఎల్‌బీసీ

న్యూ ఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ తవ్వకం పనులు తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. టన్నెల్ ప్రాంతంలోని నేల స్వభావాన్ని కచ్చితంగా అంచనా వేసేందుకు ప్రత్యేక హెలికాప్టర్లతో ఎలక్ట్రో మ్యాగ్నటిక్ సర్వే చేయించాలని నిర్ణయించింది. అందుకోసం తక్కువ ఎత్తులో ఎగిరే సామర్థ్యం గల రక్షణ శాఖకు చెందిన రెండు హెలికాప్టర్లు వినియోగించనున్నారు. సర్వే పరికరాలను డెన్మార్క్ నుంచి ప్రత్యేకంగా తెప్పించనున్నారు. ఈ సర్వేపై బుధవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆ శాఖ కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, సీఈ అజయ్‌కుమార్‌లు నార్త్ ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ వీరేంద్ర తివారీ, బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ డీజీగా పనిచేసిన హర్‌పాల్‌సింగ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రాలతో విడివిడిగా భేటీ అయ్యారు. టన్నెల్ పునరుద్ధరణ, సర్వే, నిర్మాణ పనులపై వారితో చర్చించారు. సర్వే కోసం రెండు ప్రత్యేక హెలికాప్టర్లను ఇవ్వాలని కోరగా, రక్షణ శాఖ అధికారులు అంగీకరించినట్లు మంత్రి తెలిపారు.

# ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



కంపెనీలు తమకు ఇచ్చిన లక్ష్యానికన్న తక్కువగా సరఫరా చేసిన ఎరువులను మరియు జూన్ నెలకు కావల్సిన ఎరువులను కలిపి జులై లోగా సరఫరా చేయాలని ఎరువుల కంపెనీల ప్రతినిధులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు ఆదేశించారు. ఈ రోజు సచివాలయంలో మార్క్ ఫెడ్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు మరియు ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల, ఎప్రిల్ నెలలో 1.70 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులకు గాను 1.22 లక్షల మెట్రిక్ టన్నులు, మే నెలలో 1.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 0.87 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడంపై కంపెనీ ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ నెలకు కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నులతో పాటు ఇప్పటివరకు తక్కువగా సరఫరా చేసిన 1.21 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను జూలై నెలలోగా సరఫరా చేయాలన్నారు. ఒకవేళ కేటాయించిన ఎరువులను సరఫరా చేయని పక్షంలో అట్టి కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లావారిగా కేటాయించిన ఎరువులను, ఆ జిల్లాలలోనే పంపిణీ చేసేలా కంపెనీలు కూడా జాగ్రత వహించాలని సూచించారు.

రాష్ట్రంలోని అన్ని మండలాలలో రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువుల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మరియు మార్క్ ఫెడ్ ఎండి గారిని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి జిల్లాలోను కేవలం ఈ నెలకు సరిపడ ఎరువులనే కాకుండా, వచ్చే నెలకు సరిపడ ఎరువులను కూడా ముందస్తుగానే జిల్లా కేంద్రంలో నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. రోజువారి కొనుగోళ్లను కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ఒకవేళ డీలర్లు %వజూశీం% ద్వారా అమ్మకాలు జరపకపోతే, ఆయా మండలాలలో ఉన్న నిల్వలు తెల్సుకొనే అవకాశం ఉండదని, కనుక అటువంటి డీలర్లు, వారికి ఎరువులు సరఫరా చేసే కంపెనీలపై వెంటనే చర్యలు తీసుకోవల్సిందిగా డైరెక్టర్ గారిని ఆదేశించారు. ఈ సమావేశంలో 9 ఎరువుల కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్ష

తదుపరి వివిధ విత్తన కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రివర్యులు, జిల్లాల వారిగా అన్ని రకాల విత్తనాల లభ్యత, కొనుగోళ్ల వివరాలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, వరిలో సన్న రకాల విత్తనాలు, సివిల్ సప్లై వారు కొనుగోలుకు అనువుగా ఉన్నటువంటి రకాల లభ్యతపై ముఖ్యంగా దృష్టి సారించాలని, డైరెక్టర్ గోపి గారికి సూచించారు. డైరెక్టర్ గోపిగారు మాట్లాడుతూ, గౌరవ మంత్రివర్యులు గారి ఆదేశాలతో అన్ని రకాల విత్తనాలను ముందస్తుగానే సిద్ధం చేసుకున్నామని, 1.37 కోట్ల ఎకరాలకు సరిపడ వరి విత్తనాలు, ముఖ్యంగా సన్న రకాలు 24 లక్షల క్వింటాళ్లు, దొడ్డు రకాలు 10 లక్షల క్వింటాళ్లు విత్తనాలు, మొక్కజొన్న 6 లక్షల ఎకరాలలో సాగవుతుందని అంచనా వేసి 30 లక్షల క్వింటాళ్ల విత్తనాలను, కందులు 44 వేల క్వింటాళ్లు, పత్తి 98 వేల క్వింటాళ్లు (2,17,77,778 ప్యాకేట్లు) సోయాచిక్కుడు 32 వేల క్వింటాళ్ల విత్తనాలను ముందస్తుగానే సిద్ధం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా కల్తీ విత్తనాల విషయంలో గౌరవ మంత్రిగారి ఆదేశాల మేరకు పోలీసు శాఖ వారితో టాస్క్ పోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే 13 జిల్లాలలో 46 కేసులు పెట్టి 111 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, 323.2 క్వింటాళ్ల కల్తీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలనీ, అదేవిధంగా సీడ్ ఉత్పత్తి చేసే కంపెనీలను కూడా సీడ్ చట్టం పరిధి లోకి తెచ్చి, విత్తనోత్పత్తి రైతులు నష్టపోయిన సందర్భాలలో ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోపు సీడ్ యాక్ట్ ముసాయిదా సిద్ధం చేయాల్సిందిగా సెక్రటరీ రఘునందన్ గారికి సూచించారు. వచ్చే నెలలో మిర్చి విత్తన కంపెనీలు, నర్సరీల నిర్వహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని రకాల విత్తన కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్



కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500,౯900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500,౯900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు. కవాసకి నింజా 500: జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451షష, లిక్విడ్‌కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 హ్ట్రజూ, 43.6 చీఎ టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్‌షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది. కవాసకి ౯900: కవాసకి ప్రస్తుతం౯900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్‌షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948%షష, లిక్విడ్‌కూల్డ్, ఇన్‌లైన్‌ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 హ్ట్రజూ, 98.6 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. కవాసకి నింజా 650: కవాసకి నింజా 650 బైక్ 649షష, లిక్విడ్‌కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68 హ్ట్రజూ పవర్, 64 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్‌షోరూమ్) నుండి లభిస్తుంది. కవాసకి వెర్సిస్ 650: జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649షష, లిక్విడ్‌కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68 హ్ట్రజూ, 61 చీఎ టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్‌షోరూమ్). కవాసకి ఎలిమినేటర్: కవాసకి ఎలిమినేటర్ 451షష, లిక్విడ్‌కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్‌షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర..




బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5%G% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 5356% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి, జుఖీల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీఅసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది. ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

# ధనవంతులను చేసిన స్టాక్స్!



స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చిన అనేక స్టాక్‌లు ఉన్నాయి. దేశంలోని ప్రముఖ మెటీరియల్ హ్యాండ్లింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీదారులలో ఒకటైన ుIూ లిమిటెడ్, దలాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. దాని షేర్లు పెరుగుతూనే ఉన్నాయి. రికార్డులను బద్దలు కొట్టాయి. ఇటీవలి కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద సంపద సృష్టికర్తలలో ఒకటిగా ఉద్భవించాయి. రెండేళ్ల క్రితం రూ. 29 ట్రేడిరగ్ ధర నుండి ఈ స్టాక్ 1,141% పెరిగి రూ.363.90 స్థాయికి చేరుకుంది. మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు మల్టీబ్యాగర్ స్టాక్‌లను కనుగొని వాటి రాబడిని చూడాలి. 2 సంవత్సరాల క్రితం రూ.29 ధర ఇప్పుడు రూ. 382 ధరకు చేరుకున్న మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. నేడు మల్టీబ్యాగర్ స్మాల్‌క్యాప్ స్టాక్‌లు దృష్టి సారించాయి.

గత 1 నెలలో కంపెనీ స్టాక్ 82.97% వరకు రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 3 నెలల్లో 102.70% రాబడిని, 3 సంవత్సరాలలో 1096.06% రాబడిని ఇచ్చింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2,529.21 కోట్లు. చీూజులో ఈ స్టాక్ 2 సంవత్సరాలలో 1100% రాబడిని ఇచ్చింది. ఎవరైనా 2 సంవత్సరాల క్రితం ఈ స్టాక్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు ఆ మొత్తం రూ. 12,41,979 అయ్యేది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# వన్డే ర్యాంకింగ్స్‌లో స్థానాన్ని పటిలం చేసుకున్న లేడీ కోహ్లీ!

తాజా Iజజ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన రెండో స్థానాన్ని నిలబెట్టుకోగా, ఇంగ్లాండ్ ప్లేయర్ అమీ జోన్స్ సెంచరీలతో ఆకట్టుకొని నాలుగో స్థానానికి దూసుకొచ్చింది. వెస్టిండీస్‌తో సిరీస్‌లో అద్భుతంగా ఆడిన ఆమె బ్యాటింగ్‌తో పాటు, బౌలింగ్ విభాగంలో కేట్ క్రాస్ కూడా మెరుపు ప్రదర్శన ఇచ్చింది. ఆమె ఎనిమిదో స్థానానికి ఎగబాకింది. రాబోయే భారత పర్యటనలో వీరి ర్యాంకులు మరింత మెరుగయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. తాజా ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదలలో భారత్‌కు చెందిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానం నిలుపుకోవడంలో విజయవంతమైంది. ఆమె ఇప్పటికీ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో, ఇంగ్లాండ్‌కు చెందిన వికెట్ కీపర్‌బ్యాటర్ అమీ జోన్స్ అత్యుత్తమ ఫామ్‌లో ఉండటంతో తన ర్యాంకింగ్స్‌ను క్షణాల్లో మార్చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీలతో మెరిసిన జోన్స్, Iజజ మహిళల ూణI బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి చేరుకుంది. అయితే ఇది తాత్కాలికం కాకుండా, రెండవ వన్డేలో 98 బంతుల్లో 129 పరుగులు చేసిన ఆమె, తన స్థిరతతో ప్రస్తుతం నాలుగో స్థానానికి చేరి 689



రేటింగ్ పాయింట్లను సొంతం చేసుకుంది. ఈ స్థాయికి చేరుకోవడం ద్వారా జోన్స్, లారా వోల్వార్డ్ట్, స్మృతి మంధాన, నాట్ స్కైవర్‌బ్రంట్‌లుగా పేరొందిన అగ్ర శ్రేణి త్రయానికి సమీప పోటీదారిగా నిలిచింది. ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను అజేయంగా ముగించడంలో అమీ జోన్స్ కీలక పాత్ర పోషించింది. అదే జోష్‌ను టీ20 సిరీస్‌కి కూడా తీసుకెళ్లి, ఆ సిరీస్‌ను 30 తేడాతో గెలుచుకోవడంలో వారు సమర్థత చూపారు. జోన్స్ ఫామ్‌తో పాటు బౌలింగ్ విభాగంలో కేట్ క్రాస్ కూడా అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆమె మొత్తం మూడు వికెట్లు తీసింది. ముఖ్యంగా చివరి వన్డేలో 1/15తో అద్భుత ఆర్థికంగా బౌలింగ్ చేసి టీమ్ విజయంలో తనవంతు పాత్ర పోషించింది. ఈ ప్రదర్శన వల్ల ఆమె Iజజ మహిళల ూణI బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానానికి చేరుకుంది. ఇప్పుడు రాబోయే భారత పర్యటన నేపథ్యంలో, అమీ జోన్స్, కేట్ క్రాస్‌లు తమ మెరుగైన ప్రదర్శనలతో ర్యాంకింగ్స్‌లో మరింత ఎత్తుకు చేరే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా, ప్రస్తుతం మహిళల వన్డే క్రికెట్‌లో ర్యాంకింగ్స్ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. లారా వోల్వార్డ్, మంధాన, నాట్ స్కైవర్‌లు టాప్‌లో కొనసాగుతుండగా, అమీ జోన్స్ తమ దూకుడు ప్రదర్శనతో అదే స్థాయికి చేరేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## కౌంటీల్లో ఆడనున్న రుతురాజ్

భారత యువ క్రికెటర్, చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఇంగ్లీశ్ సమ్మర్ సీజన్‌లో కౌంటీ క్రికెట్‌లో ఆడనున్నాడు. భారత జట్టు ఐదు టెస్టుల టెండూల్కర్‌అండర్సన్ ట్రోఫీ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుండగా..ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ కౌంటీల్లో కనిపించనున్నాడు. 28 ఏండ్ల గైక్వాడ్.. యార్క్‌షైర్‌తో ఐదు కౌంటీ చాంపియన్‌షిప్ మ్యాచుల్లో ఆడేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. కౌంటీ మ్యాచుల అనంతరం మెట్రో బ్యాంక్ వన్డే కప్‌లోనూ రుతురాజ్ ఆడనున్నాడు. భారత్ తరఫున ఆరు వన్డేలు, 23 టీ20లు ఆడిన రుతురాజ్ ప్రస్తుతం భారత్‌ఏ తరఫున ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఏడు సెంచరీలతో 41.77 సగటు సాధించిన రుతురాజ్.. లిస్ట్‌ఏలో 16 శతకాలతో 56.15 సగటుతో పరుగులు రాబట్టాడు. కౌంటీల్లో ఆడుతూ.. భారత్, ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు పిలుపు వస్తే సిద్ధంగా ఉండాలని గైక్వాడ్ భావిస్తున్నాడు!.





## అందుకే ఆ ఇద్దరిని తీసుకోలేదు...

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌కు ముందు ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సంచలన నిర్ణయాలు తీసుకున్నాడు. ప్రధానంగా స్కాట్ బోలాండ్‌ను తప్పించి జోష్ హేజిల్‌వుడ్‌కు ప్రాధాన్యత ఇచ్చాడు. మిడిలార్డర్‌లో మార్నస్ లాబుషేన్ ఎంపిక చేయగా, టీనేజ్ ఆటగాడు సామ్ కాన్స్టాస్‌ను పక్కన పెట్టారు. స్కాట్ తప్పిపోవడం వల్ల అతనిపై అన్యాయం జరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి, అయితే కమ్మిన్స్ అయితే ఇది సాదారణ వ్యూహాత్మక మార్పేనని స్పష్టం చేశాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌కు ముందు ఆసక్తికరంగా మారాయి. జూన్ 11న లార్డ్స్‌లో దక్షిణాఫ్రికాతో జరగనున్న 'అల్టిమేట్ టెస్ట్' కోసం అతడు చేసిన ప్రధాన మార్పుల్లో ఒకటి స్కాట్ బోలాండ్‌ను టీం నుండి తప్పించి జోష్ హేజిల్‌వుడ్‌ను చేర్చడమే. ఈ నిర్ణయం మీద మాట్లాడిన పాట్, ఇది నిజంగా దురదృష్టకరమని పేర్కొన్నారు. ''స్కాట్ ఎటువంటి తప్పూ చేయలేదు. కానీ వన్డే టెస్టుల్లో ఆటగాళ్ల మధ్య ఉన్న పోటీ కారణంగా, కొన్ని పరిస్థితుల్లో బలమైన ఆటగాళ్లను పక్కన పెట్టాల్సి వస్తుంది. స్కాట్‌కి ముందున్న రెండేళ్లలో అనేక టెస్టులు ఉండబోతున్నాయి, కాబట్టి ఇది అతని కెరీర్‌లో చివరి మ్యాచ్ కాదు,'' అని పాట్ అన్నారు. ఫాస్ట్ బౌలర్ల బలమైన సమాహారం వలన, ఆటగాళ్ల కెరీర్‌ను మరిన్ని సంవత్సరాల పాటు కొనసాగించేందుకు అవకాశం ఉందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. మిడిలార్డర్‌లో మార్నస్ లాబుస్చాగ్నేను ఎంపిక చేయడం, టీనేజ్ బ్యాటర్ సామ్ కాన్స్టాస్‌ను జట్టులోకి తీసుకోకపోవడంపై కూడా పాట్ వివరణ ఇచ్చారు. ''మార్నస్‌కి లార్డ్స్‌లో, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో అనుభవం ఉంది. అలాగే మూడు స్థానాల్లో బ్యాటింగ్ చేయడమూ అతనికి కొత్త కాదు. కాన్స్టాస్ ఇంకా చాలా చిన్నవాడు, అతని ముందు చాలా గొప్ప భవిష్యత్తు ఉంది. ఈ సిరీస్‌లో అతను ఆడకపోయినా, శిక్షణలో భాగంగా మంచి అనుభవాన్ని పొందుతాడు,'' అని అన్నారు. మరోవైపు జోష్ హేజిల్‌వుడ్‌కి స్కాట్ బోలాండ్‌పై మెరుగైన ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అతను మిచెల్ స్టార్క్, పాట్ కమ్మిన్స్‌తో కలిసి పేస్ ట్రయోలో చేరాడు. స్పిన్ విభాగాన్ని నాథన్ లియోన్ సమర్థిస్తుండగా, వికెట్ కీపింగ్ బాధ్యతలు అలెక్స్ కారీకి అప్పగించారు. ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ వెన్ను శస్త్రచికిత్స తర్వాత తన మొదటి టెస్ట్ ఆడనున్నాడు. బ్యూ వెబ్‌స్టర్ తన స్థానాన్ని నిలుపుకొని, మీడియం పేస్, పార్ట్‌టైమ్ స్పిన్‌తో జట్టుకు మద్దతిస్తాడు.



## పాకిస్తాన్ క్రికెట్ జట్టులో భారీ మార్పులు!

పాకిస్తాన్ క్రికెట్ జట్టులో బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్ అఫ్రిదిలను తప్పిస్తూ సెలక్షన్ కమిటీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇటీవల డీలా ప్రదర్శన, ఫామ్ లోపం, మేనేజ్‌మెంట్‌తో అసహకారం వంటి కారణాలతో వీరిని తాత్కాలికంగా వైట్ బాల్ టూర్లకు ఎంపిక చేయలేదు. ు20 సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని యువ ఆటగాళ్లను ప్రోత్సహించేందుకు ఈ మార్పులు జరిగినట్టు తెలుస్తోంది. విండీస్, శ్రీలంక వంటి సిరీస్‌లకు ముందుగా బ్యాకప్ బలోపేతానికి పాక్ సీరియస్‌గా ఆలోచన చేస్తోంది. పాకిస్తాన్ క్రికెట్‌లో మరోసారి భారీ సంచలనం చోటు చేసుకుంది. జాతీయ సీనియర్ పురుషుల సెలక్షన్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుని, టీంలో పెద్ద మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ నిర్ణయంతో బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షాహీన్ అఫ్రిదిలు తాత్కాలికంగా జట్టులోకి ఎంట్రీ పొందలేకపోయారు. దక్షిణాఫ్రికాలో మహ్మద్ రిజ్వాన్ నేతృత్వంలో పాకిస్తాన్ 20 తేడాతో ు20 సిరీస్‌ను కోల్పోయింది, ఆ సిరీస్‌లో బాబర్ కూడా ఉన్నాడు.

# త్రివిక్రమ్ సమేత జూనియర్ ఎన్టీఆర్

అసలింకా అధికారిక ప్రకటనలు రాకముందే త్రివిక్రమ్ శ్రీనివాస్ చేయబోయే సినిమాల వార్తలు ఫిలిం నగర్ వర్గాలతో పాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ముందు వెంకటేష్‌తో అన్నారు. దీని లాంచ్ వచ్చే నెల ఉండొచ్చనే లీక్స్ ఆల్రెడీ ఉన్నాయి. ఇదింకా లైన్ లో ఉండగానే రామ్ చరణ్ తో ప్రాజెక్టుకు అడుగులు వేగంగా పడుతున్నాయనే లీక్ మెగా ఫ్యాన్స్ ని యాక్టివ్ చేసింది. పెద్ది తర్వాత ఆర్సి 17ని సుకుమార్ కనక ఆలస్యం చేసే పక్షంలో త్రివిక్రమ్ తో వేగంగా మూవీ చేసేందుకు చరణ్ అంగీకారం తెలిపినట్టుగా వచ్చిన వార్త గంటల తరబడి ట్రెండింగ్‌లో ఉంది. ఈలోగానే కొత్త ట్విస్టు వచ్చింది.అల్లు అర్జున్ తో అనుకున్న ఫాంటసీ మూవీని త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ తో చేయబోతున్నాడనేది లేటెస్ట్ అప్డేట్. అయితే ఇప్పటికిప్పుడు ఇదేం ప్రారంభం కాదు. ఎందుకంటే ప్రశాంత్ నీల్ సినిమా అయ్యాక దేవర 2 ఉంది. దాని తర్వాత నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్లో ఒక మూవీ ఉండొచ్చనే క్లూలు సితార సంస్థ ఎప్పటికప్పుడు ఇస్తూనే ఉంది. మధ్యలో దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ ప్రచారం బయటికి వచ్చింది. ఇవన్నీ జరిగే లోపు రెండు మూడు సంవత్సరాలు గడిచిపోతాయి. 2027 కల్లా త్రివిక్రమ్ వెంకటేష్, రామ్ చరణ్ సినిమాలు పూర్తి చేసుకుని అందుబాటులోకి వచ్చేస్తారు. ఇప్పటికైతే ప్లానింగ్ ఇలా కనిపిస్తోంది కానీ ఎంతవరకు నిజమవుతుందో సమాధానం చెప్పాల్సింది కాలమే. జూనియర్ ఎన్టీఆర్ %% త్రివిక్రమ్ కలయికలో గతంలో వచ్చిన అరవింద సమేత వీర రాఘవ ఘనవిజయం అందుకోవడమే కాక తారక్ లోని కొత్త ఫ్యాక్షన్ యాంగిల్ ని బయటికి తీసుకొచ్చింది. ఇప్పుడు బన్నీ ప్రాజెక్టు తనే చేసే పక్షంలో జూనియర్ కెరీర్ లోనే అతి పెద్ద ఫాంటసీ ప్రాజెక్ట్ అవుతుంది.



## నిలువెత్తునా ముంచేసిన థగ్ లైఫ్

ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే గ్రేటెస్ట్ ఫిలిమ్స్‌లో ఒకటిగా పేరు తెచ్చుకున్న చిత్రం.. 'నాయకన్'. టైమ్ సంస్థ ప్రపంచ సినీ చరిత్రలోనే అత్యంత గొప్ప చిత్రాలంటూ వంద సినిమ్లా లను ప్రకటిస్తే.. అందులో ఇండియా నుంచి చోటు దక్కించుకున్న మూవీ 'నాయకన్'. ఇలాంటి సినిమాను అందించిన కమల్ హాసన్-మణిరత్నం కలయికలో ఓ సినిమా వస్తుంటే అభిమానుల ఎగ్జైట్మెంట్ అంతా ఇంతా కాదు. పైగా ఇది 'నాయకన్'ను మించిన సినిమా అంటూ కమల్ పెద్ద స్టేట్మెంటే ఇచ్చాడు. ట్రైలర్ చూస్తే 'నాయకన్'ను మించకపోయినా.. డీసెంట్ మూవీనే అయ్యుంటుందని ఆశించారు ప్రేక్షకులు. కానీ తీరా



థియేటర్లకు వెళ్లిన వాళ్లకు దిమ్మదిరిగి బొమ్మ కనిపించింది. మణిరత్నం కెరీర్లోనే అత్యంత పేలవమైన సినిమాల్లో ఒకటిగా ఇది పేరు తెచ్చుకుంది. మార్నింగ్ షో నుంచే డిజాస్టర్ టాక్‌తో మొదలైన ఈ సినిమా.. ఏ దశలోనూ పుంజుకోలేకపోయింది. కొందరు తమిళ క్రిటిక్స్, అక్కడి ప్రేక్షకులు తొలి రోజు దీనికి కూడా హైప్ ఇచ్చుకున్నారు. కానీ అక్కడ కూడా సినిమా నిలబడలేదు. తెలుగులో ఒక్క షో పూర్తి కాగానే 'థగ్ లైఫ్' పెద్ద డిజాస్టర్ అని తేలిపోయింది. రిలీజ్‌కు ముందు ఉన్న అంచనాల కారణంగా తొలి రోజు రూ.కోటి షేర్ రాబట్టింది 'థగ్ లైఫ్'. తర్వాత నాలుగు రోజులు కలిపినా షేర్ కోటిని మించలేదు. సోమవారానికే థియేటర్లు ఖాళీ అయిపోయాయి. జనం లేక షోలు క్యాన్సిల్ చేస్తున్న పరిస్థితి. ఇక థియేటర్ల నుంచి వచ్చే ఆదాయమేమీ లేనట్లే. రూ.18 కోట్లకు సినిమాను కొన్న నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి.. రూ.2 కోట్ల ఆదాయంతో సరిపెట్టుకుంటున్నారు.

## మేమెవరం 2 వేల కోట్ల హీరోలం కాదు

పబ్లిక్ స్టేజి మీద నిజాలతో కూడిన ఓపెన్ స్టేట్ మెంట్స్ ఇవ్వడం అరుదు. అందులోనూ స్టార్ హీరోల నుంచి వీటిని ఆశించడం తక్కువ. ఇవాళ ముంబైలో జరిగిన కుబేర సాంగ్ ఈవెంట్ లో నాగార్జున మాట్లాడుతూ మేమెవ్వరం రెండు మూడు వేల కోట్ల హీరోలం కాదని, రష్మిక మందన్న మాత్రం ఆ క్లబ్బులో చేరిపోయిందని యానిమల్, పుష్ప 2, చావాలను ఉద్దేశించి చెప్పడంతో ఒక్కసారిగా ప్రాంగణం చప్పట్లతో మారుమ్రోగిపోయింది. కుబేర గురించి చెబుతున్న క్రమంలో శేఖర్ కమ్ములతో పని చేయడానికి 15 సంవత్సరాల నుంచి ఎదురు చూస్తుంటే ఈ సినిమాతో అది నెరవేరిందని నాగార్జున సంతోషం వ్యక్తం చేశారు. ధనుష్, రష్మిక మందన్నలు సైతం బోలెడు కబుర్లు పంచేసుకున్నారు. ఏడు గంటల పాటు డంప్ యార్డ్ లో షూటింగ్ చేయాల్సి వచ్చినప్పుడు రష్మిక చాలా సులభంగా తట్టుకుందని, ఆమెకు వాసన రాకపోవడం ఆశ్చర్యం కలిగించిందని చెప్పిన ధనుష్ కుబేర కోసం ఎలాంటి పరిశోధన చేయలేదని, శేఖర్ కమ్ముల ఎలా చెబితే అలా చేసుకుంటూ వెళ్లిపోయానని నిజాయితీగా ఒప్పేసుకున్నారు. మాములుగా కొందరు హీరోలు బిచ్చగాడి పాత్ర చేయాల్సి వచ్చినపుడూ వాళ్ళను కలిశామని, కొన్ని రోజులు వీధుల్లో తిరిగామని ఏవేవో అల్లేస్తారు. దానికి భిన్నంగా ధనుష్ ఉన్నది ఉన్నట్టు చెప్పేయడం విశేషం. విలన్ జిమ్ షర్బ్ గురించి నాగార్జున ప్రత్యేక ప్రశంసలు అందించడం గమనార్హం. తనకంటే తెలుగు బాగా మాట్లాడాడంటూ ప్రత్యేక కితాబు ఇచ్చేశారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in